# పూరీ దేవుడు

"మీ ఆయనపేరేమిటి?" పేర్లనమోదు చేస్తున్న ఆఫీసరు అడిగింది, కార్పొరేషన్ యెన్నికలొస్తున్నాయి. ఇంటి సభ్యులు వారి పేర్లు।వయస్సు।యింటినంబరు। వార్డునంబరు అనీ అచ్చొత్తించిన చీటీలు యింటింటికీ తిరిగియిచ్చేయాలి. వారు ఓట్లు వేస్తారు,

వరలక్ష్మి టీచర్ నవ్వింది, యెందుకు నవ్వుతావన్నట్టు చూసింది ఆఫీసరు రత్నమ్మ

"పూరీ దేముడు" అని యిల్లాలు చెప్పింది

మీకు సరైన సమాధానం రాదు ఆఫీసర్ నళినాక్షి నీధవుని నామ మెయ్యది అన్న, తనచేత జీర్ణవస్త్రమును జూపె పడతినీకేమైన బిడ్డలా చెపుమన్న, మింటనున్న రిక్కలనుజూపె, అలామాట్లాడుతుందా యిల్లాలు మీరేడీకోడ్ చేసుకోవాలి, వెనకో సారి నాకీ అనుభవమైంది అందుకని నవ్వాను వాళ్లాయన పేరు గ్రహించారా?

ఆఫీసరూ చిరునవ్వు చిందించింది "మీదంపతుల మధ్య నయోధ్య లేదా మిసెస్ దేముడూ। అనితానూ హాస్యాలాడగలనని చూసింది.

లేకేం, తట్టల కొద్దీవున్నది, లేకపోతే యిక్కడెందు కుంటానూ? అని దీర్ఘంనీసింది యిల్లాలు

అధికారమూ డబ్బు, హోదా, పెద్దబంగ్లా, అన్నీ చూసుకునివుండచ్చు అన్నది రాజామణి, అమెచ్చ్యూర్ల క్లబ్ సెక్రెటరీ

అధికారమా! యెంతవున్నదో చూపనా? అన్నదినవ్వుతూ రాంబాబూ! అని కేకవేసింది, మారెడుటార్చ్ పట్టుకుని, ముంజేతికి రిస్ట్‌వాచీ ఖాకీదుస్తులూ. తలకు మఫ్లర్ మనిషి వీధివాకిలి ముందున్నాడు

పోస్ట్‌డొక్కులో * త్తరాలేయాలి. ఇస్తావుండు. అన్నది జానెడు పొడుగున తుబుక్కునవమ్మేశాడు రాంబాబు.

ఆఫీసుకెల్లాల, రేపేస్తాలే. ఆడుండనీ, యాడికిపోతే యేడిటీ యివ్వటానికి పిలిసి నావనుకుని వచ్చినా, తలనొస్తా వున్నది, దగ్గుజలుబు, గొంతునెప్పి, ఉష్ణమొచ్చిందేమో. జరంకొలిచే మీటరుండాదా? తెచ్చిచూడు. అలాఅభినయిస్తూ అగ్గిపుల్లలు కావాలని గూడా అభినయించాడు.

ఇల్లాలు అగ్గిపెట్టెతెచ్చి విసిరేసింది. సేవకుడు అందు అందుకున్నాడు సగం పుల్లలు తీసిజోబీలో వేసుకుని, పెట్టి మూసి యిల్లాలు మీదికి విసిరేశాడు.

అక్లెవరు? కోత్తోళ్లని లోనికిరానీబాక. దొంగలు పడుతున్నారు. నీకు తెల్దూ సరిగా యినిపియ్యదూ. యేసాలేసుకొస్తుండారు, అనకబాబు నన్ను తిడతాడు. నిన్ను పెట్టిందెందుకురా సన్నాసీ అంటడు అటుండగా యిద్దరుస్త్రీలు వెనకనించి వచ్చి రాంబాబు వంక చూశారు రాంబాబు కళ్లూ మొహం యెర్రగావుబివున్నాయి. సారావాసన, నౌకరు వెళ్లిపోయాడు.

వీడా? శ్యామా! మీప్యూన్, తాగబోస్తే హత్యచేయటానికూ్కడా వెరవడు, యస్సైని పట్టుకుని, ఒళ్లుదెలియనిస్థితిలో

వున్నాడని విడుదల చేయించారురామ చంద్రన్. అంటూ మెట్లెక్కి లోపలికొచ్చారు.

మీకోసమే మీయింటికొస్తే మీరందలేదు ఆఫీసర్! వెతుక్కుంటూ వచ్చాము,అని ఖాళీ కుర్చీలాక్రమించారు.

శ్యామా నిలబడేవున్నది. చూశారుగా అధికారం ఇంక డబ్బు నేను షాపింగ్‌చేయను మార్కెటింగ్ చేయను వాకిట్లోకి కూరవస్తే, కూరలమ్మాయి యింట్లో కూరపడేస్తుంది, యెంతివ్వాలో చెపుతుంది యజమానియిస్తాడు టాలెంటెడ్ లేడీ అనిపించుకోవాలిట నేను అన్నీ నేర్చుకుని యింట్లోనే చేసుకుంటే డబ్బు పదార్థాలు మిగులుతాయిట, నేను చేసిన దేశీకుకిన్ రుచి చూడండి ఆల్బమ్స్ముందుంచి శ్యామలోపలికెళ్ళింది.

పెద్దప్లాస్టిక్ ట్రేలో వళ్లెంలోవుంచి ట్రేమధ్యగా బల్లమీదుంచింది. మళ్లావెళి గ్లాసుల్లో డ్రింక్ పోసితెచ్చింది, కూచున్నది.

చాలాచేశారే. సోషల్‌వర్కర్ నాగమణి అన్నది

చాలాయేమున్నాయి లెండి. ఇవికజ్జికాయలు. ఇవి మినపసున్ని. ఇవి పెసరసున్ని ఇది అరిశ ఇవిసోజ్జి పూరీలు ఇపేణీలు, ఇవిపొంగడాలు, ఇదిమిక్చరు, ఇవిరింగులు, ఇవి చెక్కలు, ఇవి గవ్వలు_

డ్రింక్ మీరే చేశారా? అనడుగుతూ తింటున్నారు,

నేనేచేశా తీసుకోండి మొహమాట పడకండి ఇంకా ఊళ్లో తిరగాల్సిన పని వున్నదిగదూ, ఇది ద్రాక్ష డ్రింక్ తింటున్నారు, డ్రింక్ సిప్ చేస్తున్నారు,

చిన్న అరిశలండీ నోట్లో వేసుకోగానే కరిగిపోతు న్నాయి మాకూడా యివన్నీ చేయటం నేర్పుతారా? జంతికలు కటకటలాడకుండా కరిగిపోతున్నాయి. వాము కారమూ లేకుండా గుల్లనిచ్చి బాగున్నాయి వెన్నకలిపారేమో

వంటావిడ సుబ్బలక్ష్మి లోపలికొచ్చి, సత్కాలక్షేపం చేస్తున్నారా? ఘోషల్‌గాదరింగా, అంటూ సోఫాలో కూచున్నది,

నేను శ్రీశైలం వెళ్లాను. అక్కడ ఫైవ్ త్రీ కల్లాలేచి స్నానం కానిస్తూనే వంట మొదలెడితే, రాత్రిపదిన్నర వరకూ నడ్డిమొత్తకుండా చేయాలి, రోజుకి నూటయాభై యిస్తారు- నేను లేకుండా చూసి చాలా చేసిందే శ్యామా అన్నీ చేసుకు తింటూ వుంటుంది, చుట్టాలూ, పెద్దవాళ్లూ వచ్చినప్పుడే నాకు కబురు పెడ్తారు, మడీదడీ చూచేప్పటికే పొద్దెక్కుతుంది, తక్కువకు వస్తాగదా అని జనం పోగుపడ్డప్పుడే పిలిచి కారు వంపుతారు. ఇది నేరాగానే వేడినీళ్లు స్నానానికిస్తుంది వేడికాపీ అందిస్తుంది వంట చేసినంతసేపూ అన్నీ అందిస్తుంది వచ్చినవారు చెప్పిన వంట చేయాలి! మధ్యాన్నం టేబుల్ ఫాన్‌పెట్టి నవారుమంచం మీద బూరుగుదూది పరుపువేసి మెత్తని దుప్పటివేస్తుందిది. డన్‌లప్ పిల్లో అమరుస్తుంది వెన్ను నెప్పి అన్నా, కాళ్లుపీకుతున్నాయన్నా వెన్నతో మాసేజ్ చేస్తుంది. హేరాయితే వాడ్తాను తలస్నానానికి షాంపూయే కుంకుడు పులుసుయెలా వాడాలో తెలియదు, అలావాగుతూ తినగలిగినన్ని తిని, రెండు గ్లాసులడ్రింకు తాగింది. లేచింది,

పోతానే శ్యామా! యీమధ్య నన్ను పిలవటం లేదు నన్ను మంచిపోయినా రీ మోనని, కనపడిపోదామని వచ్చాను అయిదువందలు అవ్వాయివ్వు ఫస్టకల్లాతీరుస్తా, జడ్జిగారింటో వంటకు కుదిరాను. నెలకువెయ్యియిస్తారు. కాఫీ టిపిన్లూ, తీపి కారం, పండగలకు స్పెషల్ వంట, బంధువులొస్తే ఆచారం పాటిస్తా డిన్నర్లూ, లంచ్‌లూ యిస్తూవుంటారు జడ్జిగారు, వెళ్లకుండా నిలబడేవున్నది. శ్యామాలో పలికిపోయి బీరువాతీసి వర్స్ హాండ్‌బాగ్ వూడదీసిచూసింది వచ్చింది నెలాఖరు గదూ నాదగ్గరాలేదు యజమానిరాగానే గుర్తు పెట్టుకుని చెపుతా మాఅబ్బాయి చేతపంపిస్తారాయన అడిపిచ్చి వెళ్ళండి అన్నాది

నీకు పాకెట్‌మనీ యివ్వడూ మీమగడూ? అన్నదికోపంగా

ఇవ్వడని మీకు తెలుసుగదూ మీరున్నప్పుడు చూశారుగా అన్నిసరులూ, కూరలు తెప్పించి అక్కడుంచుతారు దగ్గరుండి చేయించి, స్టోర్‌రూమ్‌కి తాళం వేసుకెళ్తారు శ్యామా తీయగా నవ్వింది

సుబ్బలక్ష్మి, మళ్ళీవస్తానే లేదా ఫోన్ చేస్తా రాత్రిభోజనాలయాకవస్తా, జడ్జిగారు కారిస్తారు అని పోబోయింది-

మీరే డ్రైవ్‌చేస్తారా. నాగమణి అడిగింది-

లేదు నాకురాదు చూపు ఆనదు డ్రైవర్ సర్వెంట్ క్వార్టర్స్‌లో వుంటాడు పిలిస్తేవస్తాడు యెప్పుడన్నా, కూర కాఫీ వుప్మా అడిగితే యిస్తూవుంటా అని వెళ్లిపోయింది-

అందరూ శ్యామా వంకచూసి నవ్వారు-

తెలిసిందిగా హోదా నేనింక వివరించక్కర్లేదు చాలా వోపిక పట్టారు ఇంకొంచెం శ్రమతీసుకోండి నేను తీసినచిత్రం విసిద్వారా టివి మీదకెక్కించి చూసిస్తా డ్యూయెట్ డూయెట్ అని చూస్తూ వుంటాము అలాగే దీని పేరు డైలాగ్ డైలాగ్- పదిహేనునిమిషాలే అనికానిస్తువుండండి అని వెళ్లింది శ్యామా- హీరో, మీవాళ్లొచ్చినా, మీపిల్లలొచ్చినా నవ్వుతూ మాట్లాడవేం పూసుకు తిరగవేం, అడిగినవన్నీ కొని బెట్టాలి. అని నవ్వు తున్నాడు, మీమరదలు అలా చేసి మెప్పుపొందింది. నువ్వూ అలాగే చేయాలి.

ఆవిడకూ మీరంతా సాక్షులుగా వుండి సెరిమోనీజరిపారు. బంధువు అని ఒప్పుకున్నారు. మీయింటికొచ్చింది. నాకా మర్యాదలు చెల్లలేదు. నేను చేయక్కర్లా,

చేయాలి, అవన్నీ జరగలేదు గనకనే "అయ్యోతప్పు చేశానే, అని చొక్కలాగూలు, చీరలు జాకట్లు లంగాలు, ఓడీలు చెప్పులు కొనిచ్చి మీఅబ్బాయి వచ్చాడు, మా అమ్మాయి వచ్చిందని నలుగురికీ చూపాలి, అన్నాడు మొండిగా.

మీతమ్ముడు బాగాడబ్బు సంపాయిస్తున్నారుగాబోలు. దోసిళ్లతో భార్యచేతులో పోస్తారేమో ఆమె ఖర్చుచేస్తుంది మీరుమడిగట్టు కూచుంటారై పాయె చినిగినజాకెట్లూ పాతచీరలూ నేనూ వాళ్ళకేం కొనగల్నా? వాళ్ళకామాత్రం తెలియదా? మీమద ఇకి మీతమ్ముడుగారు నూరు కోళ్లు కొనిబెట్టాడుట అవి గుడ్లు పెడతాయిట. మీరునాకు ఒక్కకోడీ కొని బెట్టలేదు బంగారుగుడ్డుపెట్టేది ఒకటైనాచాలు,

వాడేందోసిళ్ళతో ఒడిలోపోయటంలేదు. మేమే బిల్పయిమ్మని చెల్లిస్తాం నీకు పిల్లి అంటేనే రోత దాని మీదనీళ్లు పోస్తా వైపాయె. కోడిదాకాయెక్కడా? అకోడి అరిచినన్ను నిద్ర పోనివ్వదు. ఇంట్లోకొస్తుంది,

నువ్వట్లా చెప్పకుండా క్లబ్‌మానేయరాదు. రిజైన్ చేశాను అని కాగితం మీదరాసి సెక్రెటరీకివ్వాలి.

అందరూ కార్లలో వెళ్తారండి, నేనొక్కతెనే నడిచివెళ్తా

యెవరిక్కారున్నదో చూసి. నేనుగూడా మీతోవస్తాను అని చెప్పి వచ్చి టైమ్‌కి ముందే వాళ్లింటి కెళ్ళి వాళ్లింట్లో కూచో వాలి, పని చేస్తున్నట్టు తిరగాలి వాళ్లేతీసికెళ్తారు,

మీరు చెప్పినట్టు చేసినా, నన్ను తీసికెళ్లాలేమో నన్నట్టుపని వున్నట్టు ముందే వెళ్లిపోతారు, క్లబ్‌నించి వచ్చేప్పుడు గూడా, కార్లోకిక్కిరిసి కూచుంటారు శ్యామా! నువ్వు వాళ్ళకార్లో వెళ్లు. వెళ్లేది అంటుదొకామె, మరికామె మేము మీయింటివేపుగాదు అదుగోవాళ్ళకార్లో వెళ్లు అని వెళ్లిపోతారు అలానాలుగైదు కార్ల చుట్టూతా తిరిగి నడిచి వెళ్తున్న వారి వెంట వెళ్తే అడ్డుచెప్పరు గనక నడిచివస్తా మెయిన్ రోడ్ మీద వస్తుండగా మీకారు నాపక్కనించి దూసుకుపోతుంది. నాపక్కన నడిచే వాళ్ళు.

అయ్యో! అదినీకారే! నిన్ను గమనించకుండా వెళ్లారేం నిన్నుచూసి ఆపద్దూ మేం కూడా అందులో దూరేవాళ్ళమే. అని బాగా నవ్వుతారు.

యెవరో పై ఆఫీసరడిగితే నేను కారు యిచ్చి వుండాని. ఆ ఆఫీసరుకి నేను తెలియదేమో! అనలేవూ? మిమ్మల్నందర్నీ

యెక్కించుకోటానికి చోటులేదేమో అనాలి, నీకు సమయస్ఫూర్తి లేదు కల్పరూ లేదు హాస్యాలాడుతూనే గెల్చుకురావాలి. నీ అవస రానికని కారుషెడ్డులోనే వుంచాలానేనుః నీకుతోలటమన్నా రాదు. యెవరన్నా అడిగితే నిర్మొహమాటంగా, మీభార్యా రత్నం యెక్కడి కెళ్తుందో అవసరానికుంచాలి. అనాలానేను. భార్యాదాసని అనుకోవాలనా నీవుద్దేశం? నీకు వెర్రుస్తున్నట్టుంద రికీ అర్థంకావాలా?

అక్కర్లేదు. పూరీదేముడని అందరికీ తెలుసు పొన్లెండి. ఆవాళ వెళ్లను మీకారెవరోతోటి కెళ్లారు కారుతాళాలు నేనే యిచ్చా ఆఁగుర్తొచ్చింది. సర్వీసింగ్‌కి మీరు డ్రైవరొచ్చి తీసికెళ్లాడు,

"నువెక్కడి కెళ్లాలి?"

"తిలక్ గారింటికి చాలా దూరం"

'యెందు కెళ్లటం ?'

మీకే ఫోన్ చేశారువాళ్ళు పంపమని.

ఆఁ గుర్తొచ్చింది వాళ్ళమ్మాయి సమర్తలాడింది గదూ వేడుకచేస్తారుట తిలక్‌ఫోన్ చేశాడు నువ్వువెళ్లాల్సిందే వెళ్ళక పోతే అసూయ అనుకుంటాడు.

అసూయ యెందుకు నాకు?

నువ్వు నీకూతుళ్లకే వేడుకలూ చేసుకోవైపాయె నేను చేసుకోనివ్వనని ప్రచారం చేస్తివైపాయె లే.లే. తయారుకా. నడుస్తూ వెళ్తుంటే దోవలోరిక్షా అందుతుంది అందగానే యెక్కు వచ్చేప్పుడెవకార్లోనన్నా రావచ్చు.

శ్యామా! మా అక్క తోడుకోడలు కూతురు ఫామిలీతో వద్దామను కుంటుండగా, పెదమామగారు పోయి మైలవచ్చిందిట, వాళ్ళకు శలవు అయిపోవచ్చిందిట, ఢిల్లీ వెళ్ళిపోవాలిట ఇక్కడ మంచి వైద్యం చేస్తే ఫిజిషన్ తెలుసునట, ఆయనకు చూపించుకుని, శ్రీశైలం చూసి వెళ్ళిపోతారట మీకేమైనా యిబ్బందా? మీకావూరు కొత్త, హోటల్సు తెలియవు, అనివ్రాశారు. ఆయన కార్పొరేట్ మెంబర్ ఆ అమ్మాయి డెప్యూటీ కలెక్టర్ కూతురు మీకిట్లాటి పట్టింపులు లేవు తప్పక రమ్మని రాసేదా? అనడిగాడ పూరీదేముడు.

రాయండి రాయండి సన్నాదగాలా? మనమేం పాటించంగా. సర్వం బ్రహ్మమయం అని చెప్పారై పాయె అభ్యంతరమేమిటీ? అన్నది శ్యామా కిచెన్‌లోనించే.

వాళ్ళొచ్చినప్పుడు నువ్వు మరీ రిజర్వ్‌డుగా వుండకు నీకదో అలవాటు కలుపుకోలుతనంగా వుండాలి మనం ఢిల్లీ వెళ్తే వాంళ్లిటో దిగచ్చు.

అవును. అది నిజమే. అలాగే పూసుకుతిరుగుతా

శ్యామా! అనిపిలిచాడు దేముడు. చేతిలోవిప్పివున్న ఇన్‌లాండ్‌కవరూ నిలబడివున్నాడు, లుంగీ, చొక్కాగానీ, టవల్ గానీ లేవు మొహాన ఆలోచనా ఆదుర్దా

యెందుకండీ? అని చెయ్యితుడుచుకుంటూ వచ్చింది_

ఉత్తరం రాసింది మావాళ్లే నీవేపుపిల్లని చేసుకోవాలని వున్నదట మీరు మంచి మర్యాదస్తులనీ, పిల్ల బుద్ధిమంతు

రాణీ, వనీపాటా వచ్చనీ, వంటగూడా చక్కగా చేస్తుందనీ, చదువుపూర్తి అవుతూనే ఉద్యోగంలో చేరిందనీ అన్నీ నచ్చి నాయట కావాలని వారబ్బాయికి అడుగు తున్నారు గనక పిల్లను వారికివ్వమని తెలియజెప్పి, నిశ్చయం చేయించి రావాలి. నాకు వాళ్లుబాగా తెలుసు బాగావున్నవాళ్లే కట్నం కానుకలడగరాదని చెప్తాను తీసుకోరు. పెళ్లిచెసి పంపిస్తేచాలు గుళ్లో పెళ్లిలాటిదైనాసరే నేఁజెప్పిస్తాగా. పిల్లవేపువారు లేని వాళ్లు మీరే అడుగుతున్నారు గనక యేమీ డిమాండ్ చేయు రాదని చెప్తా. వింటారు. అన్నాడు శాపీగా.

అంతా బాగావే వున్నదిగానండీ నేనూ ఆడదాన్నేగదూ నాపిల్లలూ పెళ్లికెదిగారు, ఆచదువులకంతులేదా? విసుగెత్తు తున్నదన్నీ అందించ లేక పెళ్లిళ్లుచెప్తే వెళ్లిపోతారు. గుళ్లో పెళ్లిలాటిదైనా చెస్తే, లేనివాడికిచ్చి నా సంతోషిస్తా మీమేలు మఁరచిపోను వీళ్లపెళ్లికాగా నేను వెళ్లి మీరడిగిన పెళ్లి నిశ్చ యం చేయించివస్తాను. అన్నది తొణక్కుండా.

నీషరతు బాగాలేదు. నీపిల్లల పెళ్లిళ్లు అవే అవుతాయి. నీ పిల్లలు అందమైన వాళ్లూ బుద్ధిమంతులూ, పెద్దజాబ్బులోకి వెళ్ళిపోతారు. వాళ్ళమంచి పేరువిని, ఆజీతాలు చూసి యెవరో ఒకరు కావాలని చేసుకుంటారు. నువు వెళ్లాల్సిందే; బయలుదేరు అన్నాడు పూరీదేముఁడు

మీరన్నది జరిగేప్పటికి వయస్సుమళ్ళిపోదండీ యిప్పుడే చేయరాదూ అన్నది తర్కిస్తున్నట్టన్నది

గడిచిబోదు ఆడపిల్లలకి నలభైయొనిమిదేళ్ళొచ్చేదాకా పిల్లల్ని కనే శక్తివుంటుంది అవకాశమున్నది నీకోసం స్లీపర్లో బెర్త్ రిజర్వ్ చేయించాను టికెట్‌వచ్చేసింది బయలుదేరాలి

సినమాచూస్తున్న వాళ్ళంతా పెద్దగానవ్వుతూ లేచారు. చేతిరుమాలలతో మొహాలు అద్దుకున్నారు

ధాంక్స్‌ఫర్‌ది యెంటర్ టెయిన్ మెంట్ అని వెళ్ళిపోయారు.

-/•/-